RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 255 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం ,31 - జనవరి 2024

## ఇంద్రవెల్లి నుంచే

# తొలి బహిరంగ సభ



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆదివాసీ పోరాటాల పురిటి గడ్డ ఇంద్రవెల్లి నుండే సీఎం రేవంత్ రెడ్డి తొలి బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించబోతున్నారు సీఎం రేవంత్. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలి సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సభ నేపథ్యంలో నేడు హైదరాబాద్‌లో ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జిల్లా నేతలతో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. సభ బాద్యతలను భుజానికెత్తుకున్న మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే కు అదనపు బాద్యతలు అప్పగించారు.గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి బహిరంగ సభ ఇంద్రవెల్లిలో నిర్వహించడం.. ఆ సభ కాంగ్రెస్ కు పునర్ జీవం పోయడంతో మళ్లీ అదే సెంటిమెంట్‌ను ఫాలో అవుతున్నారు రేవంత్ రెడ్డి. ఇంద్రవెల్లి నుంచే తొలి బహిరంగ సభను ఏర్పాటు చేసి సీఎం హోదాలో పాల్గొనాలని నిర్ణయం తీసుకోవడంతో అటు అధికారులు, ఇటు హస్తం పార్టీ నేతలు అలర్ట్ అయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద స్మారక స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.స్మృతి వన శంఖ స్థాపనకు స్వయంగా తానే వస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వచ్చే నెల 2 న ఇంద్రవెల్లి పర్యటించబోతున్నారు. ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా నాగోబాను దర్శించుకోబోతున్నారు. సీఎం హోదాలో ఎన్టీఆర్ తర్వాత నాగోబాను దర్శించుకోనున్న తొలి తెలంగాణ సీఎంగా రికార్డ్‌ల్లోకి ఎక్కనున్నారు. సీఎం రాక నేపథ్యంలో అన్నీ ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు మంత్రి సీతక్క సూచనలు చేశారు. ఈ బహిరంగ సభ పార్లమెంట్ ఎన్నికల సమర శంఖరావ సభగా సాగనుందని తెలుస్తోంది. 12 లోక్‌సభ స్థానాల్లో గెలుపే టార్గెట్ గా ఈ సభను నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది హస్తం పార్టీ. ఈ సభ నుంచి సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించనున్నారని సమాచారం.పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే మరో రెండు గ్యారంటీల అమలు చేయాలని.. ఇంద్రవెల్లి సభ నుండే శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. వారంలో మూడు రోజుల పాటు పార్టీ కోసం సమయం కేటాయిస్తానని చెప్పిన రేవంత్.. ఫిబ్రవరి 2న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి సభతో ఈ మేరకు కార్యాచరణ ప్రారంభించనున్నట్టు సమాచారం. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ నాలుగు అసెంబ్లీ సీట్లను సాధించినప్పటికీ, లోక్‌సభ స్థానంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క ఖానాపూర్‌లోనే మాత్రమే విజయం సాధించడంతో ఆదిలాబాద్ ఎంపీ సీటును కాంగ్రెస్ కైవసం చేసుకోవడం కత్తి మీద సాములా మారింది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ సీటును బీజేపీకి తిరిగి దక్కకుండా పావులు కదుపుతూనే కీలక నేతలను ఆదిలాబాద్ పార్లమెంట్‌కు అదనపు ఇంఛార్జ్ లుగా నియమించే అవకాశం కనిపిస్తోంది.ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ జెట్ స్పీడ్‌తో పుంజుకోవడం అసెంబ్లీ ఎన్నికల్లో ఏడింటిలో నాలుగు చోట్ల బీజేపీ విజయం సాధించడం.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మరింత జోష్‌తో దూసుకుపోతుండటంతో ఇంద్రవెల్లి సభతో బీజేపీ స్పీడ్ కు బ్రేకులు వేసేలా సభ నిర్వాహించాలని హస్తం శ్రేణులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. భారీ జనసమీకరణతో ప్రత్యర్థులకు ఇంద్రవెల్లి సభతో సంకేతాలు పంపుతూనే ప్రజలను మరిన్ని వరాల జల్లులు కురిపించాలని ఫిక్స్ అయినట్టుగా సమాచారం. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులను హైదరాబాద్ పిలిపించుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇంద్రవెల్లి సభ బాద్యతలను తిరిగి ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావుకు అప్పగించే అవకాశాలున్నాయి.గతంలో పీసీసీగా ఉన్న సమయంలో ఆయన ఆద్వర్యంలోనే సభ సక్సెస్ కావడంతో మంత్రి సీతక్క తో పాటు ఆయనకు అధనపు బాద్యతలు కట్టబెట్టే అవకాశం ఉంది. ఇంద్రవెల్లి సభ తర్వాత కూడా లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలు నిర్వహించడం ద్వారా పార్టీ యంత్రాంగాన్ని చురుగ్గా ఉంచాలని సీఎం నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇంద్రవెల్లి సభ ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీల అమలు ప్రకటన ఉండనుందని సమాచారం.

# రాజ్యసభకు

## సత్నామ్ సింగ్ సంధు..



నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము

సత్నామ్ సింగ్ ఎప్పుడూ జాతీయ ఐక్యతను పెంపొందించారని, ఎన్నారైలతో కలిసి పని చేశారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం తాను శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే రాజ్యసభ కార్యకలాపాలు ఆయన అభిప్రాయాలతో సుసంపన్నం అవుతాయని విశ్వసిస్తున్నానని మోదీ అన్నారు. సత్నామ్ సింగ్ సంధు 2001లో మొహాలిలోని లాంద్రాన్‌లో చండీగఢ్.ఛండీఘడ్ యూనివర్శిటీ ఛాన్సలర్ సత్నామ్ సింగ్ సంధును రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్రపతి నామినేట్ చేశారు. సత్నామ్ సింగ్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టుగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. సంధును రాజ్యసభకు నామినేట్ చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. సత్నామ్ సింగ్ ప్రఖ్యాత విద్యావేత్త, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అతను అట్టడుగు స్థాయి ప్రజలకు వివిధ మార్గాల్లో సేవ మార్గంలో ఉన్నారు.సత్నామ్ సింగ్ ఎప్పుడూ జాతీయ ఐక్యతను పెంపొందించారని, ఎన్నారైలతో కలిసి పని చేశారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం తాను శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే రాజ్యసభ కార్యకలాపాలు ఆయన అభిప్రాయాలతో సుసంపన్నం అవుతాయని విశ్వసిస్తున్నానని మోదీ అన్నారు సత్నామ్ సింగ్ సంధు 2001లో మొహాలిలోని లాంద్రాన్‌లో చండీగఢ్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ కి పునాది వేశారు. దీని తరువాత 2012 సంవత్సరంలో అతను చండీగఢ్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూశాడు. కానీ చండీగఢ్ యూనివర్శిటీ ఛాన్సలర్ సంధూ లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆర్థిక సహాయం చేస్తున్నారు.అతను తన రెండు లు 'ఇండియన్ మైనారిటీస్ ఫౌండేషన్', న్యూ ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ద్వారా ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడానికి, అలాగే మత సామరస్యాన్ని పెంపొందించడానికి పెద్ద ఎత్తున కమ్యూనిటీ ప్రయత్నాలలో చురుకుగా పాల్గొంటారు. అతను దేశీయంగా జాతీయ సమైక్యత కోసం తన ప్రయత్నాలతో ఒక ముద్ర వేశారు. విదేశాలలో ఉన్న భారతీయ ప్రవాసులతో విస్తృతంగా పనిచేశారు.

## నితీష్ వల్ల ఇండియా కూటమికి ఎలాంటి ఇబ్బంది లేదు: రాహుల్ గాంధీ



బిహార్ సీఎం నితీష్‌కుమార్ ఎన్డీఏ కూటమిలో చేరడంతో ఇండియా కూటమికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు రాహుల్‌గాంధీ. నితీష్ యూటర్న్‌లను చూసి గవర్నరే ఆశ్చర్యపడుతున్నారని సెటైర్ వేశారు. ఇండియా కూటమి కులగణన చేస్తుందన్న భయంతోనే నితీష్‌పై బీజేపీ ఒత్తిడి చేసిందని విమర్శించారు రాహుల్. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా బిహార్‌లో పర్యటిస్తున్న రాహుల్ మంగళవారం పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర బిహార్‌లో కొనసాగుతోంది. ఇండియా కూటమికి షాకిచ్చిన బిహార్ సీఎం నితీష్‌పై తొలిసారి విరుచుకుపడ్డారు రాహుల్‌గాంధీ. నితీష్‌కుమార్ యూటర్న్ సీఎం అని సెటైర్లు విసిరారు. నితీష్‌కుమార్ యూటర్న్‌లను చూసి గవర్నరే ఆశ్చర్య పడుతున్నారని అన్నారు. బిహార్‌లో కులగణన చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందన్నారు రాహుల్. ఈ ప్రకటన రాగానే బీజేపీలో వణుకు ప్రారంభమయ్యిందని అన్నారు. అందుకే నితీష్‌పై ఒత్తిడి చేసి ఎన్డీఏలో చేర్చుకున్నారని రాహుల్ విమర్శించారు. శాలువాను మర్చిపోయానని చెప్పి నితీష్ రాజ్‌భవన్‌లో బీజేపీ నేతలతో జతకట్టారని విమర్శించారు.ఇదిలా ఉంటే.. పూర్ణియా జిల్లాలో జోడో యాత్ర సందర్భంగా రాహుల్ రైతుగా మారారు. రైతుల సమస్యలను రాహుల్ అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని రాహుల్ విమర్శించారు. ఇండియా కూటమి అధికారం లోకి వస్తేనే రైతుల కష్టాలు తీరుతాయన్నారు. సామాజిక న్యాయం , ఆర్థిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు రాహుల్‌గాంధీ. నితీష్‌కుమార్ కూటమి నుంచి బయటకు వెళ్లడంతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు.

# పది స్థానాల్లో అభ్యర్థులపై కొలిక్కిరాని కసరత్తు



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వెళ్తోంది. నెల రోజులుగా నియోజకవర్గాల వారీగా ఇంచార్జిల మార్పుపై వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. మరో వైపు ఇప్పటికే ఎన్నికల శంఖారావం కూడా పూరించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.బొబ్బిలిలో సిద్ధం సభ ద్వారా సమరశంఖం పూరించారు వైసీపీ అధినేత వైఎస్ జగన్. మరో నాలుగు ప్రాంతాల్లో సభలు పెట్టేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో పాగా వేయాలనేదీ ముఖ్యమంత్రి జగన్ టార్గెట్‌గా పెట్టుకున్నారు. దానికి అనుగుణంగానే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీల స్థానాల్లో మార్పులు చేర్పులు చేస్తున్నారు. కొంత మంది ఎమ్మెల్యేలను ఒకచోట నుంచి మరో చోటుకి మారు-స్తున్నారు. మరికొంత మందికి టిక్కెట్లు నిరాకరిస్తున్నారు.ఇక, లోక్ సభ స్థానాల విషయంలో కూడా ఆచితూచి అడుగులు వేస్తున్నారు వైఎస్ జగన్. కొంతమంది ఎమ్మెల్యేలను ఎంపీ అభ్యఃర్థులుగా పంపిస్తున్నారు. మరికొంత మంది ఎంపీలను ఈసారి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలుగా నియమించారు. ఆయా అభ్యర్థులపై వచ్చిన సర్వే నివేదికలు, పనితీరు ఆధారంగా ఈ మార్పులు చేస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. స్థానికంగా ప్రజల్లో ఉన్న వ్యతిరేకతతో పాటు పార్టీ కేడర్‌ను కలుపుకునిపోవడంలో విఫలమైన అభ్యర్థుల విషయంలో పార్టీ అధినేత జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే చాలా చోట్ల అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఇంచార్జిలను కూడా మార్పు చేశారు.ఇప్పటివరకూ మొత్తం నాలుగు జాబితాలు ప్రకటించింది వైఎస్సార్‌సీపీ. మొత్తం 68 స్థానాలకు ఇంచార్జిలను మార్పు చేశారు. వీటిలో 58 అసెంబ్లీ స్థానాలుండగా, మరో 10 ఎంపీ స్థానాలున్నాయి. జనవరి 18వ తేదీన నాలుగో విడత జాబితాను ప్రకటించింది వైసీపీ అధిష్టానం. అప్పటి నుంచి ఐదో విడత జాబితాపై పార్టీ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. అయితే, కొన్ని స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికలో వైసీపీ అధిష్టానం తలలు పట్టుకుంటుంది. సామాజిక సమీకరణాలతో పాటు గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం పార్టీకి తలనొప్పిగా మారింది. దీంతో ఆయా స్థానాల్లో అభ్యర్థులపై కసరత్తు కొలిక్కి రావడం లేదు. కసరత్తు పూర్తికాకపోవడంతో ఐదో విడత అభ్యర్థుల ప్రకటన రోజురోజుకూ ఆలస్యం అవుతుంది.పది స్థానాల్లో అభ్యర్థులపై కొలిక్కిరాని కసరత్తు! వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిల మార్పులో భాగంగా ఇప్పటివరకూ 58 అసెంబ్లీ స్థానాలతో పాటు 10 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను మార్పు చేశారు. మిగిలిన 13 ఎంపీ స్థానాల్లో మూడు స్థానాల్లో ఎలాంటి మార్పు లేదని తెలుస్తోంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ స్థానాలు పదిలంగానే ఉన్నాయి. ఇక, మిగిలిన పది స్థానాల అభ్యర్థుల ఎంపిక అధిష్టానానికి తలనొప్పిగా మారింది. వీటిలో ఒకట్రెండు స్థానాలకు క్లారిటీ వచ్చిందని తెలిసింది. మిగిలిన ఏడెనిమిది స్థానాలకు పలువరు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.అలాగే అసెంబ్లీ స్థానాల విషయంలో కూడా కొన్ని మార్పులు చేద్దామనుకున్న స్థానాలను సిట్టింగ్‌లకే ఇచ్చేలా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వీటిలో బొబ్బిలి సిట్టింగ్ ఎమ్మెల్యే అప్పలనాయుడుకు తిరిగి కేటాయించే చాన్స్ ఉంది. ఇక్కడ కొప్పుల వెలమ అభ్యర్థిని రంగంలోకి దించాలని అనుకున్నప్పటికీ సరైన అభ్యర్థి దొరక్కపోవడంతో అప్పలనాయుడును కొనసాగించే అవకాశం కనిపిస్తుంది. ఇక, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కు తిరిగి ఇదే స్థానం ఖరారయ్యే అవకాశం ఉంది. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్‌కు తిరిగి అక్కడే సీటు కేటాయించే అవకాశం ఉంది.ఇక ఎంపీ స్థానాలకు అభ్యర్దుల ఎంపిక కొలిక్కి రాలేదు. విజయనగరం ఎంపీగా మజ్జి శ్రీను అనుకున్నప్పటికీ ఈయన స్థానంలో చంద్రశేఖర్ పేరు వినిపిస్తుంది. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు వినపడుతుంది. ఇక కాకినాడ పార్లమెంట్ స్థానానికి చలమలశెట్టి సునీల్ పేరు దాదాపు ఖరారయినట్లేనని తెలుస్తోంది. రాజమండ్రి ఎంపీగా జక్కంపూడి రాజా పేరు పరిశీలించినప్పటికీ వెలమ సామాజిక వర్గం అభ్యర్థి కోసం పలువురు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అమలాపురం ఎంపీగా ఎలీజా అనుకున్నప్పటికీ ఆయన స్థానంలో మరొకరి కోసం అధిష్టానం పెద్దలు వెతుకుతున్నారు.మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జిగా అవనిగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పేరు పరిశీలనలో ఉంది..గుంటూరు స్థానానికి మేయర్ కావటి మనోహర్ నాయుడు పేరు మొదట్లో పరిశీలించినా, ఆయన వద్దనుకున్నట్లు తెలిస్తోంది. అందుకే మరో బలమైన అభ్యర్థి కోసం అధిష్టానం పలువురి పేర్లను పరిశీలిస్తోంది. నరసరావుపేట ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్ దాదాపు ఖరారయినట్లే అని సమాచారం. నంద్యాల టిక్కెట్‌ను మైనార్టీలకు ఇచ్చే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మద్దిశెట్టి వేణుగోపాల్ లేదా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ పెద్దల నుంచి అందుతున్న సమాచారం.ఈ స్థానాలపై కసరత్తు కొలిక్కి రావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాతే ఐదో జాబితా విడుదల చేసేలా వైఎస్సార్సీపీ అధిష్టానం ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జాబితాతో మొత్తం అభ్యర్దుల మార్పులు చేర్పులుకు ఫుల్ స్టాప్ పెట్టనున్నట్లు సమాచారం.

# ఆటో కార్మికుల సమస్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





ఉప్పల్, జనవరి 30 ( వాస్తవ తెలంగాణ ):మల్లాపూర్ డివిజన్ బి ఆర్ టి యు ఆటో యూనియన్ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి తో కలిసి, పర్యాటక శాఖ కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ని కలిసి ఆటో యూనియన్ సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు.ఆటో కార్మికులు గత నెల రోజులుగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని,సంవత్సరానికి రూ.12 వేలు ఆటో డ్రైవర్లకు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రోజుకు వెయ్యి రూ-పాయాల ఆదాయంపై గండికొట్టిందని ఆటోవాలాలు పేర్కొన్నారు.వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామని,ఆటో యూనియన్ బి ఆర్ టి యు సమస్యలు పరిష్కరించేవిదంగా కృషి చేస్తానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,మీర్ పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బొసాని పవన్ , కాప్రా డివిజన్ ప్రెసెడెంట్ రామాంజనేయులు,పి.రమేష్ ,బాలకృష్ణ ,శ్రీనివాస్ ,యు.రమేష్ ,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగాయత్ ల సంక్షేమానికి కృషి చేస్తా





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, జనవరి 30 ( వాస్తవ తెలంగాణ ):**లింగాయత్ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు కాప్రా డివిజన్ పరిధిలోని విజయ హై స్కూల్లో లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, ఎమ్మెల్యే కి సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన లింగాయత్ ల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన ఎన్నికల్లో పూర్తిగా సహకరించి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన మీకు రుణపడి ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్ లాల్ నాయక్ ను సన్మానించిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





హబ్సిగూడ, జనవరి 30 ( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ లో నివాసముంటున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోములాల్ నాయక్ ను వారి నివాసంలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ఘనంగా సన్మానించారు. తాజాగా పద్మశ్రీ పురస్కారాల్లో సాహిత్య రంగంలో ఆయనకు పద్మశ్రీ దక్కింది. హిందువుల పవిత్ర గంధం భగవద్గీతను బంజారా భాషలోకి అనువదించటంతో ఈ పు-రస్కారం దక్కింది.16 నెలల పాటు కృషిచేసి భగవద్గీత లోని 701 శ్లోకాలను బంజారా భాష లోకి అనువదించారు. ఎస్బిఐ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ పదవి వివరణ చేసిన ఈయన బంజారా జాగృతి జాతి కోసం 250కి పైగా పాటలు రాశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ గారు బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ , ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్తియా నాయక్, హబ్సిగూడ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్ , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ నగర్ లో మహాత్మునికి ఘన నివాళి



రామంతపూర్, జనవరి 30 ( వాస్తవ తెలంగాణ): సత్యం అహింస మార్గాలే ఆయుధంగా స్వాతంత్ర సంగ్రామన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా రామంతపూర్ గాంధీనగర్ మహాత్మా గాంధీ విగ్రహానికి రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగిలి లింగం , గాంధీనగర్ ప్రధాన కార్యదర్శి లఘుసాని శ్రీనివాస్ గౌడ్ , బిక్షపతి, మహమ్మద్, అజీస్ ఖాన్, మహమ్మద్ షకీల్, మహమ్మద్ రహీం , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీజీకి నివాళులు అర్పించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి





మౌలాలి, జనవరి 30 ( వాస్తవ తెలంగాణ ): మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో గల గాంధీజీ విగ్రహానికి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కుల, మత, వర్గాలకు అతీతంగా సర్వజనుల హితమే తన మతమని చాటిన మహాత్మా గాంధీ ఆదర్శాలు భారతదేశానికి ఎంతో అవసరమని అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితను స్మరించుకుని దేశ సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించిన మహాత్ముడు గాంధీజీ అని.. భారత పురోగమనానికి సదా ఓ దిక్సూచీలా నిలుస్తారని, లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఆటంకాలను లెక్క చేయకుండా ఎదుర్కొని... ఒక్కొక్కటి అధిగమిస్తూ విజయ తీరాలకు చేరాలనే స్ఫూర్తిని.. గాంధీ జీవితం నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సి ఉందన్నారు. గాంధీజీ ఆశయాల వెలుగులో ముందుకు సాగుతామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. అహింసా మార్గంలో నేటి యువత నడవాలని, గాంధీ ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము చైర్మన్ ఎర్రం సుధాకర్, చిత్తనూరి శ్రీనివాస్, చంద్రమౌళి, సంఘము అధ్యక్షులు కె.అనిల్ కుమార్, నాల రమేష్, నాగమల్ల శ్రీనివాస్, చింత నర్సయ్య, నీల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తం ఉద్యోగి అవార్డు గ్రహీత బత్తిని మంగమ్మ ను సత్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



ఉప్పల్, జనవరి 30 ( వాస్తవ తెలంగాణ ): గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామంత పూర్ ఉప కేంద్రం లో మహిళ ఆరోగ్య కార్యకర్త గా పనిచేస్తున్న బత్తిని మంగమ్మ కు ఉత్తమ ఉద్యోగి గా అవార్డు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ గౌతమ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి చేతుల మీదుగా గణ తంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమం లో అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ లు బత్తిన మంగమ్మ ను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శాలువాతో సత్కరించి అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ఇలాగే ప్రతి ఒక్క కార్యకర్త చిత్త శుద్ధితో పనిచేసి ఆసుపత్రి కీ మంచి పేరు తీసుక రావాలని అందరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.కుటుంబ నియంత్రణ, ఆరోగ్య శిశు సంక్షేమ, వ్యాధి నిరోధక టీకాలు అసంక్రమిత వ్యాధి నిరోధక కార్యక్రమాలు ఇతర అంటూ వ్యాధుల నివారణ లో ఘన నీయ మైన సేవలు అందించి నందున ఈ అవార్డు అంద చేయటం జరిగినది. బత్తిన మంగమ్మ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ సౌందర్య లత సిబ్బంది ఎండీ సిగ్మతుల్ల, కరుణదేవి ,భోగప్రకాష్ ,గౌంగడైయ్యా ,యాదమ్మ ,పద్మ ,ప్రమీల, ఏ ఎన్ ఎం లు ఆశ లు, బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,ఆకుల మహిందర్ , కొండల్ రెడ్డి, పిట్టల నరేష్ ,మాస శేఖర్ ,దయాకర్ రెడ్డి , నిరంజన్ , కిషోర్ ,మంద శేఖర్ , సుక్క కిరణ్ పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, జనవరి 30 ( వాస్తవ తెలంగాణ ):కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి , స్థానిక చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , డాక్టర్ సౌందర్య లత లు కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు పాటు పడాలని వైద్య సిబ్బంది, ఆశలు స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆ వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ సౌందర్య లత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎండీ సిగ్మతుల్ల, కరుణ దేవి ,భోగ ప్రకాష్ ,గౌంగడైయ్యా ,యాదమ్మ ,పద్మ ,ప్రమీల , ఏఎన్ఎం లు, ఆశ లు, బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్



ముదిరాజ్ ,ఆకుల మహిందర్ , కొండల్ రెడ్డి, పిట్టల నరేష్ ,మాస శేఖర్ ,దయాకర్ రెడ్డి , నిరంజన్ , కిషోర్ ,మంద శేఖర్ , సుక్క కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడి నర్వలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఉదయగిరి మండలం తిర-ుమలపురం సచివాలయ పరిధిలోని గుడి నర్వ గ్రామంలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ శిబిరంలో వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఎంపీడీవో ఈశ్వరమ్మ వైద్యాధికారి శివ కల్పన రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిది అన్నారు ఈ కార్యక్రమం ద్వారా ఉత్తమ వైద్య సేవలు అందుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు

# నిజం గెలవాలి కార్యక్రమం కోసం భువనేశ్వరి పర్యటన



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం చిలుమూరు గ్రామం బాపట్ల జిల్లా,కొల్లూరు మండలం చిలుమూరులో భువనేశ్వరి పర్యటన %--% రామలింగేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు %--% నిజం గెలవాలి కార్యక్రమం కోసం వెళ్తూ ఆలయానికి వచ్చిన భువనేశ్వరి %--% భువనేశ్వరికి స్వాగతం పలికిని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు నారా భువనేశ్వరి "నిజం గెలవాలి" కార్యక్రమం లో భాగంగా బాపట్ల జిల్లాలోకి ఘన స్వాగతం పలికిన మాజీమంత్రి నక్కా ఆనంద బాబు, తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కొల్లూరు మండలం చిలుమూరు గ్రామంలోని అభయాంజనేయస్వామిని దర్శించుకున్న నారా భువనేశ్వరి.. బాపట్లజిల్లా, చిలుమూరు కరకట్ట పై ఉన్న ఆంజనేయస్వామికి నారా భువనేశ్వరి ప్రత్యేకపూజలు. భువ-నేశ్వరికి స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనాలు, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించిన అర్చకులు. "నిజం గెలవాలి" కార్యక్రమం పర్యటనలో బాగంగా రేపల్లె మండలం చెరుకుపల్లి గ్రామంలో చంద్రబాబు గారు జైల్లో ఉన్న సమయంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించనున్న నారా భువనేశ్వరి .. చెరుకుపల్లి గ్రామం వెళ్లే క్రమంలో వేమూరు నియోజకవర్గం కొల్లూరు భట్టిప్రోలు గ్రామాల మీదుగా వెళ్తున్న భువనేశ్వరి కి మాజీమంత్రి నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు.. భువనేశ్వరి కి హారతులతో స్వాగతం పలికిన టీడీపీ మహిళ నేతలు.. ఈ సందర్భంగా మాజీమంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ - రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబు కుటుంబం మొత్తం కష్టపడుతున్న పరిస్థితి. నిజం గెలవాలి కార్యక్రమంలో బాగంగా చంద్రబాబు జైల్లో ఉనప్పుడు దిగులుతో చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఆర్థికంగా దైర్యం భరోసా ఇవ్వటానికి భువనేశ్వరి పర్యటిస్తున్నారు. జగన్ ఓటమికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. కోట్ల అవినీతి లో కూరుకుపోయి జైల్లో ఉండి వచ్చిన జగన్, చంద్రబాబు పై సాక్షాలు లేని కేసులు పెట్టీ బురద చల్లాలని చూస్తున్నారు.. జగన్ చేతిలో సీఐడీ వ్యవస్థ ఉంది కాబట్టి చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టారు. చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల్లో కనీస ప్రాథమిక సాక్షాలు కూడా లేని కోర్టులు కూడా చెప్పిన పరిస్థితి. జగన్ కి అవినీతి మసి ఉంది కాబట్టి చంద్రబాబు మీద కూడా మసి పూయ్యాలని అక్రమ కేసులు. జగన్ పుట్టుపూర్వోత్తరాలు, ఆయన బ్రతుకు,నీ చెల్లే రోడ్డున పడేస్తున్న పరిస్థితి ప్రజలందరూ చూస్తున్నారు. జగన్ నీ గద్దె దించి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. జగన్ ఓటమి తరువాత మళ్లీ జైలుకి వెళ్ళటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు.

# ఉదయగిరి నుండి బండగానిపల్లి ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నుండి బండగానిపల్లి వరకు ఘాట్ రోడ్డుని పూర్తి చేయాలని మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య అభ్యర్థించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ కింద పల్లెలు 16 గ్రామాలు ఉన్నాయని 30 వేల జనాభా ఉన్నారని కాలు నొచ్చిన కన్నునొచ్చినా ఎవరికి బాగా లేకపోయినా ఆ రోడ్డున పోవాలి అంటే నరకయాతనని ఆయన అన్నారు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ మారుమూల గ్రామాలకు ఇప్పటికీ రవాణా సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు ఈ ప్రాంత ప్రజలకు పై ప్రభుత్వాలకు గాని పాలకులకు గాని ఏ పార్టీ ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని ఆయన అన్నారు ఆ మార్గంలో వెళ్ళాలి అంటే యాక్సిడెంట్ అయితే కాళ్లు చేతులు విరిగిన పట్టించుకుందే నాధుడే కరువయ్యారన్నారు ఏ నాయకులు వచ్చినా అదిగో ఇదిగో అంటూ ఉంటారే కానీ పని మాత్రం పూర్తి చేయరు ఇప్పటికైనా సంబంధిత పాలకులు ప్రభుత్వాలు కలిసి ఆ రోడ్డును బాగు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని బనగానపల్లి ఎంపీటీసీ కాకు విజయ కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద ఫరీద్ నాయకులు

# లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని అవినాష్ లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది పోలీసుల వివరాల మేరకు రాజంపేట మండలం కమ్మలకుంట గ్రామానికి చెందిన సి వెంకటేష్ 23 లాడ్జిలో బెడ్ షీట్ తో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సీఐ గిరిబాబు తెలిపారు. మర్రిపాడు మండలం రామానాయుడు పల్లి గ్రామానికి చెందిన మేస్త్రి రమణయ్య తో కలిసి తెలంగాణ బేల్దారు పనికి వెళ్లేందుకు లాడ్జిలు రూమ్ తీసుకొని ఉన్నారని తెలిపారు. మృతదేహానికి శవపరీక్ష నిర్వహించేందుకు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సిఐ తెలిపారు.

# ప్రతి భారతీయుని గుండెలో గాంధీ స్థానం పదిలం.

**బాపూజీ బాటలో పయనిద్దాం**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిబీ**



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :అహింస, సత్యాగ్రహమే ఆయుధంగా భరతమాత దాస్య శృంఖలాలను పెకలించి, దేశ ప్రజలకు స్వేచ్ఛా వాయువులను ప్రసాదించిన స్వాతంత్ర్య సమర-యోధుడు , జాతిపిత మహాత్మా గాంధీ అని, ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని మనుబోలు ఎంపీడీవో కార్యాలయంలో జాతిపిత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మా గాంధీ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని, భారతీయుల గుండెల్లో ఆయన స్థానం ఎప్పటికీ పదిలమన్నారు. గాంధీజీ స్ఫూర్తితో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థల ఏర్పాటుతో బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి సాంబశివారెడ్డి, ఎంపీపీ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల మేకల పెంపకం దారుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై శ్రావణ్ కుమార్



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ) మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గొర్ల మేకల పెంపకం దారుల మండల అధ్యక్షుడు భూమండ్ల కుమార్ ఆధ్వర్యంలో . మంగళవారం నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై శ్రవణ్ కుమార్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది క్రిష్ణమూర్తి, గొల్ల కురుమ నాయకులు, తోటకూరి పాండు కృష్ణ ,సుడిగాలహనుమంతు ,మరాటి మల్లేష్ తోటకూరి కృష్ణయ్య ,దావెర అనిల్, దూదిమేట్ల సోమలింగం జక్కుల గంగరాజు,కుమార్,ఉప సర్పంచ్,మరాటి కృష్ణ,దూడల రాజు,కాసాని రాజు, ,ఎల్లబోయిన భిక్షపతి,నవీన్,మరసాని శ్రీను,కాసాని బుచ్చయ్య,మరాటి మల్లేష్ పెద్ద కురుమ,మరాటి క్రిష్ణ,ఎల్లబోయిన నగేష్,తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద ఘటనపై వివరాలు

## తెలుసుకుంటున్న మండల విద్యాశాఖ అధికారి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 సోమవారం సాయంత్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి పాఠశాల నందు జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు మరియు పాఠశాల సిబ్బంది చెప్పిన వివరాల ప్రకారం నిన్న రాత్రి ఎవరో ఆకతాయిలు పాఠశాల పాతస్టోర్ రూమ్ నందు నిప్పు వెలిగించి లోపల వేసి ఉంటారని అందువలన ఆ నిప్పు రాసుకుని అక్కడ ఉన్న పేపర్లు ఇతర సామాగ్రి, ప్లాస్టిక్ డ్రమ్ములు అంటుకొని మంటలు పెద్దగా వ్యాపించడంతో వాచ్ మెన్ గమనించి బయట వారిని పిలిపించి నీళ్లతో ఆ మంటలను అర్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి బాల కేశవులు , పాఠశాల సిబ్బంది, సిఆర్ పిఎంటి ఇనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆగాదంలో అంగన్వాడీ కేంద్రం

**మురికినీటి నిల్వతో మూత పడిన అంగన్వాడీ కేంద్రం**

**అవస్థలు పడుతున్న పిల్లలు.**

**వ్యర్థమైన నీటితో నిండిపోయిన అంగన్వాడీ కేంద్రం ముందుభాగం..**

**ఆశలన్నీ ఆర్డీఓ పైనే.**




**మర్రిపాడు(ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)** :మురికి నీరు వీధుల్లోకి వదిలి అంగన్వాడీ కేంద్రం ముందు నిల్వవుండిపోయేలా చేసి చిన్న పిల్లలు నడవడానికి వీల్లేకుండా ఏకంగా అంగన్వాడీ కేంద్రాన్ని మూయించిన ఘటన మర్రిపాడు మండలం పెగళ్లపాడు గ్రామంలో వెలుగుచూసింది. పెగళ్లపాడు ఎస్సి కాలనిలో ఉండే అంగన్వాడీ కేంద్రం పక్కనఉండే కొన్ని గృహాల వారు గ్రామకంఠంలో కట్టుబాటు విధికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ ఇంటి నుండి వచ్చే వ్యర్థమైన మురికి నీటిని ఇంకుడు గుంతలు ఇంటిలో ఏర్పాటు చేసుకోకుండా వీధికి వదులుతూ విరుద్ధంగా ప్రవర్తిస్తూ అంగన్వాడీ కేంద్రం మూత పడడానికి కారణమౌతున్నారు .అధికారులు మందలించిన లెక్కచేయలేదు నోటీసులు పంపిన ఖాతరు చేయకుండా చంటి బిడ్డలు అవస్థలు పడడానికి కారణమవుతున్నారని కాలనీవాసులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగాదంలో అంగన్వాడీ కేంద్రం నెట్టి మురికినీరు తో అంగన్వాడీ కేంద్రం మూతపడేలా చేసిన వారి ప్రవర్తన ఏపాటిదో అధికారులు అర్థం చేసుకోగలరు స్థానిక పంచాయితీ పెద్దలు చేసేది ఏమి లేక మిన్నకుండి పోవడం అధికారులు పట్టించుకున్న వారు వినకపోవడం ఈ చిన్నారులకు శాపంగా మారింది. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని ఇప్పటి కైనా మురికినీరు వెళ్ళడానికి పక్క గృహాల వారితో ఇంకుడు గుంతలు తవ్వించి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసా-రని కాలనీ వాసులు కోరుతున్నారు. గడిచిన మిచాంగ్ తుఫాను సమయంలో ప్రమాదంలో ఉన్న లోతట్టు ప్రాంతాల పేదలను ప్రాణంగా చూసిన కరుణ కిలిగిన ఆత్మకూరు డివిజనల్ అధికారి (ఆర్డీఓ)మధులత ఈ విసయం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విధికి విరుద్ధంగా ప్రవర్తించి మురికినీటిని వీధికి వదిలి అంగన్వాడీ కేంద్రం మూత పడటానికి కారణమైన పరిస్థితిని పర్యవేక్షించి తక్షణం న్యాయం చేస్తారని మురికి నీటి నిల్వ వల్ల మూత పడిన అంగన్వాడీ కేంద్రాన్ని ఆర్డీఓ తెరిపిస్తారని పెగళ్లపాడు ఎస్సి కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు .

# రెండు స్థానాలు సాధించిన లుంబిని విద్యార్థులు




చేజర్ల జనవరి 30 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఎం.ఎం.టి.ఎస్.ఈ టాలెంట్ టెస్ట్ లో చేజర్ల మండలానికి చెందిన ఓ ప్రైవేటు పా-ఠశాల అయిన లుంబిని విద్యాలయం విద్యార్థులు కె.కృష్ణ కౌశిక్ మరియు కె.కుమార విష్ణు లు మూడవ మరియు ఏడవ స్థానాలను సాధించారు. ఎప్పటి లాగే లుంబిని విద్యాలయం తన సత్తా చాటుకుందని పలువురు ప్రశంసిస్తున్నారు. విద్యార్థులకు మంచి చదువు వినయం విధేయతా వంటి సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ యాజమాన్యం కరస్పాండెంట్ బి.రమేష్ తన మార్క్ ను చూపించాడని ఇలాగే భవిష్యత్ లో మంచి ర్యాంకులతో ముందుండాలని పాఠశాల యా-జమాన్యంను పలువురు అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా లుంబిని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి విధ్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి కి

# శుభాకాంక్షలు తెలిపిన కాలనీవాసులు



మేడిపల్లి (వాస్తవ తెలంగాణ): పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికై 4 వసంతాలు విజయవంతంగా పూర్తి అయి 5వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని విహరిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ, సాయి హిల్స్ కాలని వాసులు,పెద్దలు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు అశోక్ రెడ్డి, రవీందర్ చారి, రాజు కుమార్ నాయక్, హరిందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, మధు ,మోహన్ రెడ్డి, ప్రభాకర్ చారి, భానుప్రకాష్, రామాంజనేయ రెడ్డి, విజయ్,రవి నాయక్,రవీందర్ యాదవ్, జవహర్ రెడ్డి, రాజేందర్, నరేందర్, వెంకట్ రెడ్డి,నరేందర్ రెడ్డి,శ్రవణ్, హనుమంతరావు,భానుశేకర్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ ఎన్ వై కే అడ్వైజర్ కమిటీ మెంబర్ గా చింత సృజన్ నియామకం



దేవరుప్పుల ( వాస్తవ తెలంగాణ) మండల కేంద్రంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత సృజన్ చిన్న వయసులోనే బిజెపి కార్యకర్త నుండి బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం ఎన్ వై కే ఎస్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా చింత సృజన్ ను కేంద్ర ప్రభుత్వం యూత్ స్పోర్ట్స్ మంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ నియమించారు. ఈ సందర్భంగా చింత సృజన్ మాట్లాడుతూ. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు .బిజెపి పార్టీలో కార్యకర్తగా పనిచేస్తూ జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నాను ఇప్పుడు నెహ్రూ యువ కేంద్రం ఎన్ వై కే ఎస్ అడ్వైజర్ కమిటీ నెంబర్ గ సహకరించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దేశమంత్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డికి , సహకరించిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

### గడ్డం సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలిపిన

# తెలంగాణ సాంస్కృతిక కళాకారులు సంజీవ

దేవరుప్పుల ( వాస్తవ తెలంగాణ) మండలంలోని అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగానం కళాకారులు గడ్డం సమ్మయ్య కు పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి జనగాం జిల్లా అధ్యక్షుడు గట్ట గళ్ళ సంజీవ ఆధ్వర్యంలో సాంస్కృతి కళాకారులు గడ్డం సమ్మయ్య ఇంటి దగ్గరికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్కృతి కళాకారుడు సంజీవ మాట్లాడుతూ. చిందు యక్షగానం కళాకారులు గడ్డం సమ్మయ్య పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో గొప్ప విషయమని మా కళాకారుల తరఫున నుండి మనస్ఫూర్తిగా అభినందిస్తున్న మన్నారు . గడ్డం సమ్మయ్య ఇంకా ముందుకు వెళ్లి కళాకారులకు కల



నేర్పియాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. బానోత్ గణేష్ పిన్నింటి రత్నం పన్నీర్ , శ్రీనివాస్, జనగాం శంకర్, కారు పోతుల సోమయ్య, కామెడీ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

**స్వంత నిధులతో గ్రూప్-2 మెటీరియల్ అందచేత. సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ప్రోత్సాహం అందిస్తామన్న ఎమ్మెల్యే మేకపాటి**

ఆత్మకురు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకోసం దశల వారీగా కార్యాచరణ రూపొందించుకుని ప్రణాళిక మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని, నిరుద్యోగ యువత తమకు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి స్వంత నిధులతో ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రూప్-2 ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న యువతకు మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ఆసరా సంబరాల్లో వారికి మెటీరియల్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని నిరుద్యోగ యువత ఎంతమంది ఉన్నారో వాలంటీర్ల సహకారంతో వివరాలు సేకరించామని అన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం చేసుకుని ఇప్పటివరకు జాబ్ మేళాలు ఏర్పాటు చేశామని, ముఖ్యమంత్రి వైఎస్



జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగ యువత కోసం గ్రూప్-2 నోటిఫికేన్ జారీ చేయడంతో వారిని ప్రోత్సహించే లక్ష్యంతో ఉచితంగా కోచింగ్, ప్రామాణిక మెటీరియల్ అందచేయడం జరిగిందని వివరించారు. యువత రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, వారికి మా ప్రోత్సహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అంతేకాక నియోజకవర్గ యువత కోసం రానున్న రోజుల్లో సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. గుంటూరు టార్గెట్ ఐఏఎస్ అకాడమి వారు అత్యుత్తమ శిక్షణ అందచేస్తున్నారని, ఇక్కడ చదివిన వారిలో నూటికి 75 శాతం మంది విజయలక్ష్యం సాధించారని పేర్కొన్నారు. అలాంటి అకాడమి వారి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందేలా కోచింగ్ అందించేందుకు సహకారం

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్

పాలకుర్తి జనవరి 30(వాస్తవ తెలంగాణ):కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సిఐటియు. రైతు సంఘం. వ్యవసాయ కారుకు సంఘం ఉమ్మడిగా నిర్వహించిన కార్మిక కర్షక మండల సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సోమసత్యం. రైతుసంఘం మండల కార్యదర్శి పనికర రాజు అధ్యక్షత వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తుందని. ప్రజలకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలనుఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రవాణా రంగంలో రైల్వే. రోడ్లు. విమానాలు. బొగ్గు.మైనింగ్. ఓడరేవులను. ఎల్ఐసి. టెలికం రంగాలను మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలోని పెద్దపెద్ద కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు.కార్మిక రంగాన్ని దెబ్బతీసి కార్మిక హక్కులను కాలరాస్తూ కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దుచేసి కార్మికులను చీకటి రోజులకు నెట్టి కార్మికులతో వెట్టిచాకిరి చేయించే4లేబర్ కోడ్ల్.మను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నినిర్వేరం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వంద రోజుల నుండి 200 కు పెంచాలని వారన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు రైతు వ్యతిరేక చట్టాలను



తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేయగా రైతాంగమంతా ఏకమై దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా సంవత్సర కాలం పాటు రైతులు చారిత్రక పోరాటం చేసినల్లచట్టాలను వెనక్కి తిప్పి కొట్టారని అన్నారు. సమస్యలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, శ్రీలత, ఒగ్గుల కొమురయ్య, పి ఐలయ్య, కే ప్రవీణ్, జి సోమ నర్సయ్య, పి శ్రీకాంత్, కే దర్గయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి జనవరి 30(వాస్తవ తెలంగాణ): పాలకుర్తి అండ్ హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్ను మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశం క్యాలెండర్ ఆవిష్కరించారు అదేవిధంగా పోలీస్ స్టేషన్లో ఎస్సై లింగారెడ్డి వెలుగు గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ అనుముల లక్ష్మి కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి నవీన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి రవి రాథోడ్లు క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వీరమల్ల సాంబ రావు మాట్లాడుతూ వినియోగదారులు వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు నాణ్యమైన వస్తువులను తీసుకోవాలని వినియోగదారులు వినియోగించే వస్తువుల్లో కల్తీ అనేక రకాల కల్తీ వస్తువులు వస్తున్నాయని వాటిలో వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు పరిశీలించి తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు తాడెం కుమా-



రస్వామి జిల్లా కమిటీ సభ్యులు మామిండ్ల సోమయ్య అన్నపు యాదగిరి పాలకుర్తి అధ్యక్షులు పసులాది ఐలయ్య స్టేషన్ఘన్పూర్ అధ్యక్షులు సోమిరెడ్డి అమరేందర్ రెడ్డి పల్లెపాటి రాజేశం గౌడ్, శివరాత్రి పుల్లయ్య, చిట్యాల సమ్మయ్య, కమ్మగాని వెంకన్న, ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొన్నారు

# 50వ డివిజన్ లో కనీస మౌలిక వసతుల కోసం సత్యాగ్రహ దీక్ష చేపట్టిన గజ్జెల్లి వెంకటేశ్వర్లు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ 50 డివిజన్ లో పరిధిలోని కనీస మౌళిక వసతులు మంచినీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,గ్రామ సింహాలు,పశువులు,విధి దీపాల కల్పనకై గుంతలుపడి పూర్తిగా పాడై అస్తవ్యస్తంగా తయారై రాకపోకలకు ఆటంకం కలుగుతున్న ప్రధాన రోడ్లను సత్వర నిర్మాణం కొరకై స్థానిక ప్రజల భాగస్వామ్యం తో కళ్యాణ్ నగర్ మెయిన్ చౌరస్తాలో జన అధికార సమితి అధ్యక్షులు గజ్జెల్లి. వెంకటేశ్వర్లు. వారి ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష.గజ్జెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పాలకులు, అధికారులకు అనేక సార్లు చెప్పిన నిధులు మంజూరు అయినవి టెండర్లు పిలిచినం, త్వరలోనే పనులను ప్రారంభిస్తాం అని చెపుతున్నారు. కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కేడ అని వుంది గౌరవ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతీసుకొని అభివృద్ధి చేయాలని మనవి.ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్,నిరటి. శంకర్,లింగాల.శంకర్, కంపెల్లి. రఘు, న్యాయవాదులు, పులిపాక. ప్రవీణ్ కుమార్, కోసనూరి.సతీష్ రెడ్డి,పి.దాదా సలాం డాక్టర్. సుంక.నారాయణ,




వేముల.కనకయ్య, సిరిపురం ఈశ్వర్ దొతి. సత్తయ్య,తటిపెల్లి వెంకన్న,గదార్ల. లచ్చయ్య, తణుకు.సంపత్ కుమార్,తణుకు కిషోర్, నగునూరి.లక్ష్మీ నారాయణ, గుండా.శ్రీనివాస్,దాసరి.రమేష్,పతంగి. రవీందర్, బుక్ డిపో అసోసియేషన్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, వ్యాపారస్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సత్యాగ్రహ దీక్ష కు సంఘీభావం తెలిపారు.

# వైభవంగా రేణుక మాతా అభిషేకం

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్:ఆదిశక్తి పరాశక్తి అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని గౌడ సంఘం సభ్యులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 5 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సంఘం సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో



ప్రభాకర్,జూలకంటి సంఘమేశ్వర్,రామకృష్ణ గౌడ్ ,యాదగౌడ్ , రాము,అరుణ్ గౌడ్ ,సత్యనారాయణగౌడ్,శ్రీనివాస్,శేఖర్, సురేష్,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# తూప్రాన్ నూతన సీఐ కృష్ణ

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ పోలీస్ స్టేషన్ కి నూతనంగా సీఐ కృష్ణ మంగళవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు, విధి నిర్వహణలో ప్రజలతో తన బాధ్యతలు కర్తవ్యం గా నిర్వహిస్తానని తెలిపారు



## బండగానిపల్లి రైతు భరోసా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉన్నది



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని బండగానిపల్లి రైతు భరోసా కేంద్రంలో యూరియా వచ్చి ఉన్నది కావున బనగానపల్లి రైతు భరోసా కేంద్రం నందు అందుబాటులో ఉన్నది కావలసినవారు రేపు ఉదయం 11 గంటలకు ఉద్యాన వన శాఖ సహాయకులు అందుబాటులో ఉంటారు అవసరమైన రైతులు తీసుకోవాల్సిందిగా

# ఘనంగా అగ్రహారం ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని అగ్రహారం గ్రామ ఉపసర్పంచ్ వడ్డేపల్లి ఆంజనేయులు వారి జన్మదినం సందర్భంగా సోమవారం రోజున పలువురు జిల్లా, మండల ప్రజాప్రతినిధులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, రాజకీయాలలో తనకంటూ ఒక ముద్ర వేసుకొని అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వడ్డేపల్లి ఆంజనేయులు రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

# నిరుపేద పద్మశాలి మహిళకు కుట్టు మిషన్ అందజేసిన పద్మశాలి సేవా సంఘం నాయకులు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆడేపు శంకర్ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని,రమేష్ నగర్ కు చెందిన పద్మశాలి నిరుపేద మహిళకు ఈరోజు కుట్టు మిషన్ అందజేయడం జరిగినది.ఈ కుట్టు మిషను కు సహకరించిన దాతలు బాల శ్రీకాంత్ ,ఉడుత రాజేశం, ఇప్పలపల్లి రాజశేఖర్, మెరుగు శ్రీనివాస్ ,సామల రవి పొరండ్ల ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు ,సుంకే రాజు, కోదాటి కుమారస్వామి, చెర్ల శ్యాంసుందర్ .దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది .గత 5 సంవత్సరాలు గా ఆడెపు శంకర్ కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న సహాయ కార్యక్రమాలను ఈ కార్యక్రమానికి వచ్చిన వారు ఆభినందించటం జరిగినది, ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మాటేటి శంకర్ ,మామిడాల రాజేశ్వ-



రరావు ,యెల్లే లక్ష్మణ్, బండారి శంకరయ్య,స్వరూపరాణి అధిక సంఖ్యలో కుల బాంధవులు మహిళలు పాల్గొన్నారు.

## ఎక్కలపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: రామగుండం నియోజకవర్గం ఎక్కలపల్లి గ్రామంలో పర్యటించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు ఎలుకలపల్లి సర్పంచ్ చిట్టబోయిన స్వ-రూప రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్కలపల్లి గేట్ నుండి సబ్బితం వరకు రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన, వైకుంఠ ధామం, బతుకమ్మ ఘాట్ ల కోసం సిసి రోడ్ల ఏర్పాటు, సోలార్ సిస్టమ్స్, స్వయం సహాయక సంఘం మహిళా బిల్డింగ్, మిని కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తమ గెలుపు కృషి చేసిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఇక సంక్షేమ పథకాల అమలు పై దృష్టి సారించాలని తెలిపారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. దలరులు ఎవరైనా సరే ఊరుకునేది లేదు. ప్రజలను మోసం చేస్తే తప్పకుండా చట్టపరమైన



చర్యలు తప్పవని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరికి ఎలాంటి అవసరం ఉన్నా తనని నేరుగా సంప్రదించాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులు ఎవరిని నమ్మి మోసవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగల అధ్యక్షులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ 79 వ వర్ధంతి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: గోదావరిఖని స్థానిక ప్రధాన చౌరస్తాలో మన జాతిపిత మహాత్మా గాంధీ 79వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ పాల్గొని మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వారు మాట్లాడుతూ భారతదేశం కోసం శాంతియుత పోరాటానికై శ్రమించిన కరంచంద్ గాంధీ ఆయన చేసిన పోరాట స్ఫూర్తి తోటి త్యాగాలు వాటికి అనుగుణంగా వారు సాధించినటువంటి స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారు ఈ భారతదేశాన్ని వదిలిపెట్టి 1947లో మనకి స్వాతంత్రాన్ని అప్పగించి వెళ్లిపోవడం జరిగింది కాబట్టి ఈరోజు రాష్ట్ర అవతరణ దినోత్సవం రాజ్యాంగం ప్రకారం నిర్మాణం ఏర్పాటు చేసుకొని గాంధీజీ సత్యగ్రహ దీక్ష చేసి శాంతియుత వాతావరణ అని నెలకొల్పి ఈరోజు వారు చరిత్రలో నిలిపే విధంగా గాంధీ మహాత్మాగా రూపాంతరం చెంది ఆయన ఒక కార్యక్రమాలు మనం ప్రతి సంవత్సరం భారతదేశానికి ఒక మహాత్మా గాంధీ గా వారిని మనం స్వాతంత్ర సమరయోధుడిగా గుర్తిస్తున్నాం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు



సీనియర్ నాయకులు నాయిని ఓదెలు ,కొప్పుల శంకర్ ,పెద్దెల్లి ప్రకాష్, తాళ్లపల్లి యుగంధర్, సుతార లక్ష్మణ్ బాబు, గడ్డం శేఖర్, పంజా శ్రీనివాస్, కళ్యాణి సింహాచలం, బొమ్మక రాజేష్, వీరబోయిన రవి యాదవ్, గుమ్మడి రవి ,ఫజల్ బెగ్, గుంపుల తిరుపతి, కనక లక్ష్మి ,మాలెం మధు, నంది వెంకటేష్, గడ్డం సది, కంకణాల రాజు, కాసు శ్రీకాంత్, సాయి, ఉదయరాజ్, మల్లయ్య, కుంట సది ,రామ్ కి, నాంపల్లి, రాజ్ కుమార్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మొరాయించిన ఆర్టీసీ బస్స ఇబ్బంది పడ్డ ప్రయాణికుల

వాస్తవతెలంగాణ పుల్కల్ :ప్రభుత్వ బస్సుల్లో ప్రాణం చేయడం సులభమే కానీ అట్టి బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆపడం వల్ల దూర ప్రాంతాలకు పోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇది ఎందుకు అని ప్రయాణికు లు ప్రశ్నిస్తే బస్సు కు ఏదో ఒక లోపం వచ్చిందని ఎక్కడ పడితే అక్కడ ఆపడం వల్ల డ్రైవర్ నిర్లక్ష్యమా లేక యజమానినిర్లక్ష్యమా అని ప్రయాణికులు మరియు ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం స్పందించి బస్సులను ఇలాంటి లోపం లేకుండా ఎక్కడ మొరాయించకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు సింగూరు నుండి సంగారెడ్డి వరకు అనునిత్యం ప్రజలు వివిధ పనుల కోసం అనునిత్యం ఆర్టీసీ



బస్సుల్లో ఎక్కువ శాతం ప్రజలు ప్రయాణిస్తూ ఉంటారు కావున ఆర్టీసీ యాజమాన్యం దృష్టిలో పెట్టుకొని మెరుగైన బస్సులను నడపాలని ప్రయాణికులు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# గుర్తు తెలియని వాహనం ఢీ జింక మృతి




గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:గుర్తు తెలియని వాహనం ఢీకొని వన్యప్రాణి జింక మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వలన జింక మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి వన్యప్రాణి జింకకు పోస్టుమార్టం నిర్వహించి, దహన సంస్కరణలు నిర్వహించారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం: బండి రమేష్

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం, హామీని నిలబెట్టుకుంటాం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఈ సందర్భంగా మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు, మంగళవారం మధ్యాహ్నం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ "బి బ్లాక్" అధ్యక్షులు తూము వేణు కలిసి అందజేశారు. ఈ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేస్తానని సానుకూలంగా స్పందించరు , ఈ



కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, శేరే సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి రోడ్ నెంబర్ ఒకటి లో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా సఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కూకట్ పల్లి నియోకజవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి బండి రమేష్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం . ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారత దేశ చరిత్రను తిరగరాసి, భారత దేశ చరిత్రను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి మన మహాత్ముడు అని, సత్య గ్రహ దీక్ష చేసి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేసిన మహాత్ముడు అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పించి సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహోన్నత వ్యక్తి అని, మహాత్ముడి సిద్ధాంతమే దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కేపీహెచ్ బి డివిజన్



అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, సాదు ప్రతాప్ రెడ్డి, ఫణి కుమార్, ప్రకాష్ ముదిరాజ్, రంగ స్వామి, శివ, బాలరాజు, మహిళా అధ్యక్షులు మా-రుతి, రజిత, భారతమ్మ, జోజమ్మ, జ్యోతి, సంధ్య, కర్రెమ్మ, వాణి, బుజ్జి, అనిత, శ్యామల కుమారి, పవన్, ఉదయ్, శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆల్ మైనారిటీ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలి ని సన్మానించిన నాయకులు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:మంగళవారం రోజు ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఆదిల్ షరీఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రభుత్వ సలహా దారులు శ్రీ షబ్బీర్ అలి ని తన స్వగృహంలో కలిసి సన్మానించడం జరిగింది ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జాహిద్ జిల్లా అధ్యక్షులు సినాద్ ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా వర్కింగ్ ప్రెసిడెంట్ జియా అహ్మద్ ఖాజ సంపత్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ.

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు అండగా ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు హరికృష్ణ అండగా నిలిచారు.వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆయన నోట్ ప్యాడ్స్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకోవాలి అని ఉన్న కొంత మంది విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన వారికి మన వంతు సాయం చేసి వారికి అండగా నిలవాలి అనేది ఆలోచన అని తెలిపారు. తల్లి తండ్రులు పట్ల ఎలా నడుచుకోవాలి ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలి అని అన్నారు పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కల్పించరు విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు



# సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. టి . మాణిక్యం :విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ చెల్లించాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు స్కాలర్షిప్ లో చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం సరికాదన్నారు అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులకు స్కాలర్షిప్ ఇస్తేనే మెరుగైన విద్య చదువుకుంటారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ వివరించారు.




# గాంధీ మార్గం అనుసరణీయం- వాసవిక్లబ్స్ చీరాల.

బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ :గాంధీజీకి నోబెల్ శాంతి బహుమతి ప్రకటించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని వాసవి క్లబ్ జిల్లా 205 అధికారులు విజ్ఞప్తి చేశారు.జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా 30వ తేది మంగళవారం చీరాలలోని సంత బజార్ నందు గల తెల్ల గాంధీ బొమ్మ మరియు నల్ల గాంధీ బొమ్మలకు వాసవి క్లబ్ చీరాల మరియు వాసవిక్లబ్ వనితా చీరాల ఆధ్వర్యంలో పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం దేశం ప్రజానీకాన్ని ఒక తాటిపైకి తెచ్చి ఆంగ్లేయులపై అహింస అనే ఆయుధాన్ని చేపట్టి సత్యాగ్రహ దీక్షతో గాంధీజీ పోరాడారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ అధికారి ఊటుకూరి బాల వేంకట సత్యనారాయణ, డిస్టిక్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకట సురేష్ బాబు, ఊటుకూరు రవిచంద్ర, మువ్వల శివకుమార్, మువ్వల వేణుగోపాల్, ఏల్చూరి వెంకట సాంబశివరావు,





సాతులూరి బాలాజీ రామకృష్ణ, పోలిశెట్టి శ్యామ్ సుందర్, తూతిక మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎంపీపీ రవీందర్ గౌడ్...ఎంపీపీ మాట్లాడుతూ ఈరోజు మనం స్వేచ్ఛ స్వతంత్రంతో బతుకుతున్నాం అంటే దానికి కారణం మహనీయుడు మహాత్మాగాంధీని గుర్తు చేశారు బ్రిటిష్ పరిపాలనలో తనదైన శైలిలో అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకొచ్చి చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు మహాత్మాగాంధీని కొనియాడారు యువత మహాత్మా గాంధీ ఆదర్శంగా ఎంచుకొని మంచి మార్గంలో ముందడుగు వేయాలని యువతకు తెలిపారు. ఈ మహనీయుని వర్ధంతి జయంతి వేడుకలు భవిష్యత్తులో పిల్లలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ రాములు సుధీర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్.యువనాయకులు కోరబోయిన నరేష్ కోటేష గౌడ్




సామాజిక సంఘ సేవకురాలు నీలం లత ప్రవీణ్ స్వామి మల్లేష్ యాదవ్ ప్రియాంక నరేష్ చారి అనిల్ సురేష్ అధికారుల నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ కి ఘన నీవాళ్ళు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :భారతదేశానికి స్వాతంత్ర్య సంపాదించి పెట్టిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కూకట్ పల్లి కి చెందిన ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎల్లకొండ జయ్ కుమార్ గుప్తా తెలిపారు. మంగళవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని కూకట్ పల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ చేసిన సేవలను కొనియాడుతూ ఆయనను స్మరించుకున్నారు. అదే విధంగా దీనబంధు కాలనీలోని గ్లోబల్ మోడల్ హైస్కూల్లో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల






నాగరాజు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అవోప సభ్యులు వాస రఘువంషి ఏ. శ్రీనివాస్ డి. వెంకటేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ 76వ వర్ధంతి

పాలకుర్తి,జనవరి 30(వాస్తవ తెలంగాణ):గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ.మోహన్ దాస్ కారంచంద్ గాంధీ చేసిన సేవలను కొనియాడుతూ వారి మార్గంలో నడవాలని



అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గుగ్గిల ఆదినారాయణ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్ పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి ఎక్స్ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సలీం ముత్తారం మాజీ సర్పంచ్ భూమ రంగయ్య మండల నాయకులు పెనుగొండ రమేష్ నల్లమాస రమేష్ కోలవేణు యువజన నాయకులు సోమ శ్రీకాంత్ ముస్కు అనిల్,మహేందర్ చిలువేరు గణేష్,సుధాకర్ రవి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పంట పొలంలోపిచికారి చేసిన కలుపు మందును పరిశీలిస్తున్న ఏఓ అరుణ కుమారి

అడ్డగూడూర్ ( వాస్తవ తెలంగాణ): యాదాద్రి జిల్లా అడ్డగూడూర-ంమండలంలోని మానాయికుంట గ్రామంలో రైతు కడారి రామచంద్రు నోవెలెక్ట్ కలుపు మందు పొలానికి పిచికారీ చేసారు. పలు రకాల కలుపు మొక్కలు చనిపోయిన ఓరకం కలుపు చనిపోలేదని సోషల్ మీడియాలో పలు గ్రూపులల్లో ఆర్ సి యస్ ఫామ్ హబ్స్ లో నకిలీ పురుగు మందులు అమ్ముతున్నారు అని పోస్ట్ లు పెట్టారు. స్పందించిన ఏఓ అరుణ కుమారి ,కంపెనీ బృందం రైతు



రామచంద్రు పొలంలో సోమవారం పరిశీలించారు. సూదిబొద్దు కలుపు ను గుర్తించారు. ఈకలుపు నోవెలెక్ట్ కలుపు మందుకు పోదు అని రైతుకు వివరించారు అన్ని రకాల కలుపులు ఓకే రకం కలుపు మందుకు పోవు కలుపుజాతులను బట్టి సరైన మోతాదులో పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు.ఒకవేళ రైతు కి అనుమానం ఉంటే రాత పూర్వకంగా ఫిర్యాదు చేయమని చెప్పడం జరిగింది. అప్పుడు శాంపిల్ తీసి ఎనాలిసిస్ కి పంపుతాము మరియు అది నాసి రకం అని తేలితే కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలియజేసారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు , వాస్తవ తెలంగాణ :సమాజభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఎప్పుడూ అండగా ఉంటానని జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ముందుంటానని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాత్రికేయులకు హామీ ఇచ్చారు. మంగళవారం గూడూరు లో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాన్ని నమ్ముకొని సమాజాభివృద్ధికి దోహదపడుతున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని జర్నలిస్టులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన భరోసా కల్పించారు.ప్రజలకు ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధులన్నారు. వాస్తవాలకు ప్రాధాన్యత ఇస్తూ విలువలకు పెద్ద పీట వేయాలన్నారు. పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. గూడూరు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండావార్తలు రాయడంలో సహకరించాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయాలని తెలిపారు



.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయిన వెంటనే పాత్రికేయులకు అండగా ఉంటామని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తనవంతు సహాయం అందజేస్తానని ఆయన తెలిపారు.ఆపదలో ఉన్న జర్నలిస్టులకు అండగా ఉంటానని

